# నిజం

నాకు తెలుసు నువ్వు నవ్వుతావని
కాని నిజం చెప్పటం నవ్వులాట కాదని
నిజం చెప్పటంలోనే నిజాయితీ వుందని
నువ్వు తెలుసుకోవాలి
సత్యహరిశ్చంద్రుడి కథ విన్నా
రాముడి సత్యవాక్పరిపాలన గురించి
వినివున్నా
నిజం విలువ తెలియలేదంటే
నువ్వు అబద్ధాల జీవితానికి
అలవాటు పడ్డావని
ఆ వ్యసనానికి బానిసయ్యావని
తెలుసుకో
నిజం నిప్పులాంటిది
అది నిన్నూ దహిస్తుంది
వ్యక్తిగా వెలగడానికి
శక్తిగా కదలడానికి
నిజమే బలమన్నది మరవకు!

**- ప్రతాప వెంకట సుబ్బారాయుడు**

**"ఈ కవిత నా సొంతం..అనుసరణ కాని..అనుకరణ కాని కాదు..ప్రసారం కాలేదు"**

**చిరునామా:**
**ప్లాట్ నం:B-40**
**రోడ్ నం:4**
**జె జె నగర్**
**సైనిక్ పురిపోస్ట్**
**సికింద్రాబాద్**
**500 094**
**సెల్: 9393981918**